నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
5 | ఆదివారం 5 జనవరి 2025 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

హ్యాపీ న్యూ ఇయర్ సార్

ఆసిఫాబాద్ టౌన్, జనవరి 4 : జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేను ఎమ్మెల్యే కోవ లక్ష్మి శనివారం మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగు చ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫా బాద్ సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆసిఫాబాద్ టౌన్/రెబ్బెన, జనవరి 4: జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. వాంకిడి మండలం తేజా పూర్ గ్రామానికి చెందిన నాగోసే మనోహ ర్‌కు. రూ. 42 వేలు, అదే గ్రామానికి చెందిన వాడై చిన్నుబాయికి రూ. 20 వేల చెక్కును అందజేశారు. అలాగే రెబ్బెన మండలం గోలేటి గ్రామంలోని భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన రాజేంద్ర ప్రసాద్ కుటుంబ సభ్యు లకు రూ. 39 వేల చెక్కును అందించారు. రెబ్బెన మండల అధ్యక్షుడు పొటు శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నిస్సార్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా రవాణా శాఖ అధికారి సంతోష్‌కుమార్

హాజీపూర్, జనవరి 4 : రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా రవాణా శాఖ అధికారి సంతోష్‌కుమార్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం వేంపల్లి గ్రామ శివారులో వాహనదారులు, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారు డ్రైవర్‌తో పాటు అందులో ప్రయాణించే వారు సైతం సీటు బెల్ట్‌ను ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడుప వద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. వాహ నానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు దగ్గరే ఉంచుకోవాలన్నారు. అనంతరం వాహ నాలకు పలు రకాల స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పె క్టర్లు రంజిత్ రెడ్డి, కిశోర్, ఖాసీం, సూర్యతేజ, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న రవాణాశాఖ అధికారి సంతోష్ కుమార్, ఎంవీఐలు

సైనిక్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నస్పూర్, జనవరి 4 : ఆలిండియా సైనిక్ స్కూల్‌లో 6,9వ తరగతుల్లో ప్రవేశాల కోసం కేంద్ర విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసిం ది. ప్రస్తుతం 5వ తరగతి, 8వ తరగతి చదు వుతున్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవ చ్చని తెలిపింది. 6వ తరగతిలో ప్రవేశం కో సం 10 నుంచి 12 ఏళ్లు (ఏప్రిల్ 1, 2013 నుంచి మార్చి 31, 2015 మధ్య జన్మించి ఉండాలి), 9వ తరగతిలో ప్రవేశం కోసం 13 నుంచి 15 ఏళ్లు (ఏప్రిల్ 1-2010 నుంచి మార్చి 31-2012 మధ్య జన్మించి ఉండాలి) మధ్యన ఉండాలని అందులో పేర్కొంది. ఈ నెల 13వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవ చ్చని, ఎస్సీ, ఎస్టీలకు రూ. 650, జనరల్, ఓ బీసీ వారికి రూ. 800 ఫీజు చెల్లించాలని తెలి పింది. వివరాల కోసం హెచ్‌టీటీపీ://ఎ గ్జామ్స్.ఎన్‌టీఏ.ఏసీ.ఇన్/ఏఐఎస్‌ఈఈ/ వెబ్ సైట్‌లో సంప్రదించవచ్చు. కాగా, తెలంగాణ లో కేవలం కరీంనగర్, హైదరాబాద్‌లో మా త్రమే పరీక్షా కేంద్రాలున్నాయి. తెలంగాణలో సైనిక్ పాఠశాలలు లేవు. ఆంధ్రప్రదేశ్‌లోని కలికిరి, కోరుకోండలో ఉన్నాయి. తెలంగాణ లోనూ సైనిక్ పాఠశాలలను ఏర్పాటు చేయా లని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సింగరేణి సీఎండీని కలిసిన నేతలు

సీసీసీ నస్పూర్, జనవరి 4 : సింగరేణి కాల రీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియే షన్ నేతలు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్‌ను శని వారం మర్వాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ఆపై పలు సమస్యలను సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లు, 2024-25 ఆర్‌వోఆర్ ప్రమోషన్ లిస్ట్‌ను విడుదల చేయాలని కోరారు. తమ సమస్యలపై సీఎండీ సానుకూలంగా స్పందించారని ఎస్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాజేశ్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం వైస్ ప్రెసిడెంట్ డేగల ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

సింగరేణి సీఎండీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

మ్యాచింగ్ గ్రాంట్ అందజేత

రెబ్బెన, జనవరి 4: బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో శనివారం సాయంత్రం రూ.7.50 లక్షల మ్యాచింగ్ గ్రాంట్ ఎఫ్‌డీని మృతి చెందిన కార్మికుడి కుటుం బానికి బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్ చేతుల మీదుగా అందించినట్లు బెల్లం పల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరు పతి తెలిపారు. ఏరియాలోని ఖైర్‌గూడ ఓసీ పీలో జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వహి స్తున్న జీవీ సత్యనారాయణ గతేడాది మార్చిలో దురదృష్టవశాత్తు మరణించగా ఆయన భార్య జీవీ అనంతలక్ష్మికి అందించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి, ఏరియా ఎస్‌వోటూజీఎం రాజమల్లు, ఖైర్ గూడ ఓసీపీ పీవో మచ్చగిరి నరేందర్, ఫైనాన్స్ మేనేజర్ రవి, ఖైర్‌గూడ ఓసీపీ డీవై పీఎం, తదితరులున్నారు.

మ్యాచింగ్ గ్రాంట్ ఎఫ్‌డీ అందిస్తున్న ఏరియా జీఎం శ్రీనివాస్

కవిత యాత్రకు తరలిరావాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధర్మారావ్

సిర్పూర్(యూ), జనవరి 4 : జిల్లాలో సోమవారం ఎమ్మెల్సీ కవిత పర్యటిం చనున్న నేపథ్యంలో కార్యకర్తలం దరూ తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొడసం ధర్మా రావ్ పిలుపునిచ్చారు. శనివారం మం డల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జైనూర్ మీదుగా జిల్లా కేంద్రం వరకూ నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ సర్కారు హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పర్యటనను విజయవంతం చేయడంతో పాటు ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతను చూపించాలన్నారు. సమావేశంలో జైనూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, మాజీ సర్పంచులు, నాయకులు కుంర భీంరావ్, రాజేశ్వర్, నాందేవ్, అర్జు ఉన్నారు.

బాధితులకు భరోసానిచ్చేందుకు..

రేపు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించనున్న ఎమ్మెల్సీ కవిత

● ఏర్పాట్లు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు ● పలుచోట్ల బైక్ ర్యాలీలతో ఘన స్వాగతం

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో విద్యార్థిని శైలజను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత (ఫైల్)

కుమ్రం భీం ఆసిఫాబాద్, జనవరి 4 (నమస్తే తెలం గాణ) : ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యంతో బాధి తులుగా మిగిలిపోయిన వారి గోడు విని, వారికి భరోసానిచ్చేందుకు నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత సోమవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఇటీవల జైనూర్‌కు చెందిన ఆటోడ్రైవర్ మక్దుం.. దేవునిగూడకు చెందిన మెస్రం నీలాబాయిపై హత్యాయత్నం చేయగా, దవాఖానలో చేర్చడంతో ఆమె ప్రాణాపాయస్థితి నుంచి బయటపడిన విషయం విదితమే. ఆమెను ఎమ్మెల్సీ కవిత పరామర్శించనున్నారు. ఆపై జైనూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన, ఆశ్రమ పాఠశాలను సందర్శిస్తారు. అలాగే వాంకిడి ఆశ్రమ పాఠశాలలో విషాహారం తిని మృత్యువాత పడిన శైలజ కుటుంబాన్ని కూడా ఆమె పరామ ర్శించి భరోసా ఇవ్వనున్నారు. అనంతరం ఆసిఫా బాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఇంటికి చేరుకొని లంచ్ చేయనున్నారు. చివరగా గోలేటిలో సింగరేణి కార్మికులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించనున్నారు.

భారీ బైక్‌ర్యాలీలతో స్వాగతం

ఎమ్మెల్సీ కవిత పర్యటనను విజయవంతం చేసేం దు కు బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు భారీ ఏర్పా ట్లు చేస్తున్నారు. ఉట్నూర్ మండలంలోని నార్నూర్ ఎక్స్‌రోడ్ నుంచి రెబ్బెన మండలం గోలేటి వరకు భారీ బైక్ ర్యాలీ తీసి..ఘన స్వాగతం పలకనున్నారు. అలాగే ఆసిఫాబాద్, జైనూర్, కెర మెరి, వాంకిడి మండల కేంద్రాల్లోనూ బైక్ ర్యాలీలు తీయనున్నారు.

మావోయిస్టుల కదలికలపై దృష్టి పెట్టాలి

● రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ● స్పెషల్ పార్టీ సిబ్బందికి టాక్టికల్ శిక్షణ

సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న సీపీ శ్రీనివాస్

మంచిర్యాల అర్బన్, జనవరి 4 : మావోయిస్టుల కదలి కలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి పెట్టాలని రామ గుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం రామగుండం పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో స్పెషల్ పార్టీ సి బ్బందికి గ్రేహౌండ్స్ తరహా శిక్షణ కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఆర్ఎస్ఐ వెంకటేశ్ ఆధ్వర్యంలో సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆయనకు మహిళా కమాండోస్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. సీపీ మాట్లాడుతూ శరీరం దృఢంగా ఉన్న ప్పుడే ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు. గ్రేహౌండ్స్ సిబ్బంది వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, నక్సలైట్ల ఏరివేతకు వివిధ అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరు గుతుందన్నారు. అన్ని విభాగాల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు అందిస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత కీలకమైనది

నేరస్తులకు శిక్షపడేందుకు కోర్టు కానిస్టేబుళ్లు బాధ్యతా యుతంగా పనిచేయాలని సీపీ శ్రీనివాస్ అన్నారు. శని వారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు, లైసెన్ ఆఫీసర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపర్చాలని సూచించారు. పెండింగ్ కేసు లను వెంటనే డిస్పోజల్ చేయాలని, నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగేలా, నేరస్తులకు శిక్షపడేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అద నపు డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘ వేంద్ర రావు, ఏసీపీ ప్రతాప్, సురేంద్ర, లీగల్ సెల్ ఇన్ స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ సతీశ్ పాల్గొన్నారు.

కలెక్టర్ కుమార్ దీపక్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జీఎం దేవేందర్

కలెక్టర్‌కు మందమర్రి జీఎం శుభాకాంక్షలు

మందమర్రి, జనవరి 4: నూతన సంవత్సరాన్ని పురస్కరించు కుని జిల్లా ఉన్నతాధికారులకు సింగరేణి మందమర్రి ఏరియా జీఎం శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్‌ను శనివారం వారివారి కార్యాలయాల్లో కలిసి పుష్ప గుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఇచ్చినోళ్లకే పనులిస్తున్నరు మరి మా సంగతేంటి?

ఎమ్మెల్యే వివేక్‌పై కాంగ్రెస్ కార్యకర్త అసహనం

భీమారం, జనవరి 4 : 'ఇచ్చినోళ్లకే పనులియ్యపడితిరి.. మరి మా సంగతేమిటి. మా గురించి పట్టించుకోరా' అంటూ ఎమ్మెల్యే వివేక్‌పై.. ఓ కాంగ్రెస్ కార్యకర్త అసహనం వ్యక్తం చేశాడు. శనివారం భీమారం మండల కేంద్రంలోని అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తుండగా, ఆరెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఓ కార్యకర్త సొంత పార్టీ నాయకులపైనే ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎమ్మెల్యే ఎప్పుడు వచ్చినా మీరే ఫొటోలు దిగితే.. ఇగ మా పరిస్థితి ఏమిటని మరో వర్గం నాయకులు, కార్యకర్తలను ప్రశ్నించాడు. ఇక ఎమ్మెల్యే వివేక్ పనులు ప్రారంభించి తిరిగి వస్తుండగా ఎల్కేశ్వరం గ్రామానికి చెందిన మరో కార్యకర్త.. అడ్డు తగిలి.. ఇచ్చిన వాళ్లకే పనులిస్తే ఎట్లా అని ప్రశ్నించాడు. దీంతో విసుగు చెందిన వివేక్ అరే... ఆగవయ్యా.. ఆగు... మీ పనే చూస్తున్నాను కదా.. అంటూ అసహనం వ్యక్తం చేశారు.

చింతగూడ సెక్షన్ ఆఫీసర్ సస్పెన్షన్

జన్నారం, జనవరి4 : విధులను నిర్లక్ష్యం చేసినందుకుగాను జన్నా రం రేంజ్ పరిధిలోని చింతగూడ సెక్షన్ ఆఫీసర్ మధుకర్‌ను సస్పె న్షన్ చేస్తూ కాళేశ్వరం జోన్ ఎఫ్‌డీపీటీ ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు రేంజ్ ఆఫీసర్ సుష్మారావు ఓ ప్రకటనలో తెలిపారు.

జీసీసీ మేనేజర్ బొజ్జానాయక్ ..

కాగజ్‌నగర్, జనవరి 4 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న జీసీసీ మేనేజర్ బొజ్జా నాయక్‌ను సస్పెన్షన్ చేస్తూ ఐటీడీఏ పీవో కుష్బూగుప్తా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆసిఫాబాద్ జీసీసీ మేనేజర్ బొజ్జానాయక్ కాగజ్‌నగర్ జీసీసీ ఇన్‌చార్జి మేనేజర్‌గా విధులు నిర్వహించారు. కొన్ని రోజుల క్రితం ఆసిఫాబాద్ జీసీసీకి చెందిన కొన్ని సరుకులను కాగజ్‌నగర్ పట్టణంలోని డాడానగర్ గ్రామంలో ఓ వ్యక్తి ఇంట్లో దింపుతుం డగా.. అక్కడే ఉన్న కొందరు యువకులు పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. పట్టణ పోలీసులు అట్టి జీసీసీ సరుకుల వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి, ఆపై ఆసిఫాబాద్ జీసీసీ గోదాములకు తరలించారు. విషయం తెలుసుకున్న జీసీసీ చైర్మన్ కోట్నాక్ తిరుపతి, డివిజనల్ మేనేజర్ రామనందం ఇటీవల కాగ జ్‌నగర్, ఆసిఫాబాద్ జీసీసీ కార్యాలయాల్లో విచారణ చేపట్టారు. అక్రమాలకు పాల్పడినట్లు రుజువు కావడంతో బొజ్జానాయక్‌ను సస్పెన్షన్ చేసినట్లు డీఎం రామనందం తెలిపారు.

యాసంగికి నీరందించేందుకు చర్యలు

నస్పూర్, జనవరి 4 : జిల్లాలోని గూడెం ఎత్తి పోతల పథకం ద్వారా యాసంగికి నీరందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, మంచిర్యాల చీఫ్ ఇంజినీర్ బద్రినా రాయణ, డీఈ దశరథంతో కలిసి రైతు సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ నుంచి ఏప్రిల్ 25 వరకు సాగు నీరు విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఈలు జాకీర్, రాజేందర్, కీర్తి, రైతులు పాల్గొన్నారు.

సహకార సంఘాల పునర్‌వ్యవస్థీకరణ!

● వచ్చేనెల 2తో ముగియనున్న గడువు ● జిల్లాలో కొత్తగా మరో 18 సంఘాల ఏర్పాటుకు కసరత్తు

● కొత్తగా ఏర్పడిన 3 మండలాల్లో రెండు చొప్పున.. ● ఈ నెలాఖరుకల్లా ప్రతిపాదనలు సిద్ధం

కుమ్రం భీం ఆసిఫాబాద్, జనవరి 4 (నమస్తే తెలం గాణ) : గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ప్రధానమైన వ్యవ సాయ రంగానికి వెన్నుదన్నుగా నిలిచే ప్రాథమిక సహ కార సంఘాలను బలోపేతం చేసే దిశగా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ప్రస్తుతం జిల్లాలో ఉన్న 12 పీఏసీ ఎస్‌లను పునర్‌వ్యవస్థీకరణ చేసి అదనంగా మరో 18 సంఘాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతు న్నది. ప్రస్తుతం పనిచేస్తున్న సహకార సంఘాల గడువు వచ్చేనెల 2వ తేదీతో ముగియనుండగా, ఆలోగా ఎన్ని కల ప్రక్రియను పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టింది.

మండలానికి రెండు చొప్పున..

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉన్నప్పుడు పాత మండలాల ప్రకారం ప్రతి మండలానికి ఒక సహకార సంఘం చొప్పున 12 సహకార సంఘాలు ప్రస్తుతం జిల్లాలో ఉన్నాయి. ప్రస్తుతం సహకార సంఘాలున్న ప్రతి మండ లంలో అదనంగా ఒక్కొక్కటి చొప్పున ఏర్పాటు చేయ నున్నారు. ఇక కొత్తగా ఏర్పడిన లింగాపూర్, చింతలమా నేపల్లి, పెంచికల్‌పేట్ మండలాల్లో సహకార సంఘాలు ఇంకా ఏర్పాటు చేయలేదు. ప్రస్తుతం ఈ మండలాల్లో రెండు చొప్పున ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

నెలాఖరుకల్లా ప్రతిపాదనలు

జిల్లాలో కొత్త సంఘాల ఏర్పాటు కోసం అధికారులు కస రత్తు చేస్తున్నారు. ఈ నెలాఖరుకల్లా జిల్లాలో కొత్త సంఘాలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనే దానిపై ప్రతి పాదనలు సిద్ధం చేయనున్నారు. జిల్లాలో ప్రస్తుతం 12 వ్యవసాయ సహకార సంఘాలు ఉండగా, ఇందులో ఆరు సంఘాలు మాత్రమే క్రియాశీలకంగా పని చేస్తు న్నాయి. దహెగాం, బెజ్జూర్, సిర్పూర్-టీ, కౌటాల, ఆసి ఫాబాద్, వాంకిడి మండలాల్లోని సహకార సంఘాల ద్వారా రైతులకు సేవలు అందుతున్నాయి. మిగతావి అంతంతమాత్రంగానే పనిచేస్తున్నాయి. మండలాల్లో అన్ని గ్రామాలకు సమదూరం ఉండేలా సంఘాలను ఏర్పాటు చేయనున్నారు.

'పది'లో అత్యుత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

మాట్లాడుతున్న మంచిర్యాల డీఈవో యాదయ్య

నస్పూర్, జనవరి 4 : మార్చిలో జరిగే పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఈవో యాదయ్య పేర్కొన్నారు. శనివారం మంచిర్యాలలోని జిల్లా సైన్స్ కేంద్రంలో ఎంఈవోలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులతో సమావేశం నిర్వహించారు. డీఈవో మాట్లాడుతూ వంద శాతం ఫలి తాలు, అత్యధిక మార్కులు సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. పదో తరగతి పరీక్ష విధా నంలో వచ్చిన మార్పులు, వాటికి అనుగు ణంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల విభాగం అదనపు కమిషనర్ దామోదర్‌రావు, సమగ్ర శిక్షా కో ఆర్డినేటర్లు చౌదరి, యశోదర, శ్రీని వాస్, రాజ్‌కుమార్, సత్యనారాయణమూర్తి, కుమారస్వామి పాల్గొన్నారు.